# సభలు సక్సెస్

## అమాత్యుడికి జన నీరాజనం

- మంత్రి కేటీఆర్‌కు ఘన స్వాగతం
- నాయకుల్లో నయా జోష్
- కోల్ బెల్ట్‌లో కాలనీలు ఖాళీ.. పల్లెలన్నీ సభల వైపే



మంత్రి కేటీఆర్‌కు ఫొటో బహూకరిస్తున్న బీఆర్ఎస్ నాయకుడు



మంత్రి కేటీఆర్‌కు మొక్కను అందజేస్తున్న రామగుండం మేయర్ అనిల్‌కుమార్



పెద్దపల్లి సభలో కేటీఆర్‌కు జై కొడుతున్న బీఆర్ఎస్ కార్యకర్త



పెద్దపల్లి సభకు తరలివస్తున్న ప్రజలు



గోదావరిఖనిలో 'రామగుండం దశాబ్ది ప్రగతి సభ'కు భారీగా హాజరైన మహిళలు

పెద్దపల్లి, అక్టోబర్ 01 (నమస్తే తెలంగాణ): మంత్రి కేటీఆర్ సభలు సక్సెస్ అయ్యాయి. అమాత్యుడికి అడగడుగునా జనం నీరాజనం పలికారు. స్థానిక ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ కార్యకర్తలు, అధికారులు మంత్రి కేటీఆర్‌కు ఘనంగా స్వాగతం పలికారు. కాగా రామగుండం నియోజకవర్గకేంద్రమైన గోదావరిఖనిలో 'రామగుండం దశాబ్ది ప్రగతి సభ'కు, పెద్దపల్లి జిల్లా కేంద్రంలో 'ప్రగతి నివేధన సభ'కు పెద్ద సంఖ్యలో బీఆర్ఎస్ కార్యకర్తలు, ప్రజలు తరలివెళ్లారు. ప్రత్యేక బస్సులు, వ్యాన్‌లు, ఆటోలు, జీపులు తదితర వాహనాల్లో సభకు వచ్చారు. దీంతో రామగుండంలోని కోల్ బెల్ట్ ఏరియాల్లోని కాలనీలన్ని ఖాళీగా బోసిపోయాయి. జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియం చుట్టు పక్కల, ప్రధాన చౌరస్తాల్లో జనం వేలాదిగా తరలిరావడంతో రోడ్లు కిటకిటలాడాయి. కాలనీల్లోని ప్రజలంతా సభకు తరలిరావడంతో జనం లేక కాలనీలు, ఇండ్లు బోసిపోయాయి. రెండు చోట్లా రామన్నకు జయజయ ధ్వానాలతో స్వాగతం పలికారు. మంత్రి ఆద్యం తం తన ప్రసంగంతో ఆకట్టుకున్నారు. జిల్లా వ్యాప్తంగా బీఆర్ఎస్‌లో నూతనోత్సాహం నెలకొన్నది.

### తరలి వచ్చిన నాయకులు, అధికారులు

సభలకు ప్రభుత్వ విప్ బాల్క సుమన్, పెద్దపల్లి జిల్లా కలెక్టర్ ముజామ్మిల్‌ఖాన్, అదనపు కలెక్టర్లు శ్యాంప్రసాద్‌లాల్, అరుణశ్రీ, ఎమ్మెల్సీ ఎల్. రమణ, పోలీసు హౌజింగ్ బోర్డు చైర్మన్ కోలేటి దామోదర్, పెద్దపల్లి బల్దియా చైర్ పర్సన్ డాక్టర్ దాసరి మమతారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్‌రావు, ఐడీసీ మాజీ చైర్మన్ ఈద శంకర్‌రెడ్డి, టీఎస్‌టీఎస్ మాజీ చైర్మన్ చిరుమిల్ల రాకేశ్, మేయర్ అనిల్‌కుమార్, డిప్యూటీ మేయర్ నడిపెల్లి అభిషేక్‌రావు, ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యుడు కొంకటి లక్ష్మీనారాయణ, టీబీజీకేఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మిరాల రాజిరెడ్డి, ప్రధాన కార్యదర్శి కెంగర్ల మల్లయ్య, ఎంపీపీలు దుర్గం విజయ, బండారి స్రవంతి శ్రీనివాస్, రేణుకాదేవి, స్రవంతి, నూనేటి సంపత్, బాలాజీరావు, జడ్పీటీసీలు ఆముల నారాయణ, బండారి రామ్మూర్తి, వంగళ తిరుపతిరెడ్డి, నాయకులు వ్యాల హరీశ్‌రెడ్డి, ఆర్‌బీఎస్ జిల్లా అధ్యక్షుడు అనంతరెడ్డి, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఉప్పు రాజ్‌కుమార్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మార్కు లక్ష్మణ్, పీఏసీఎస్ చైర్మన్లు, మార్కెట్ కమిటీ చైర్మన్లు, కౌన్సిలర్లు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, బీఆర్ఎస్ మండలాధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

### తరలిన బీఆర్ఎస్ శ్రేణులు

సుల్తానాబాద్‌రూరల్/సుల్తానాబాద్/ఓదెల/కాల్వశ్రీరాంపూర్, అక్టోబరు 1: పెద్దపల్లిలో ఆదివారం నిర్వహించే మంత్రి కేటీఆర్ బహిరంగ సభకు సుల్తానాబాద్ ఎంపీపీ పొన్నమనేని బాలాజీరావు, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పురం ప్రేమ్‌చందర్‌రావు, మండల కన్వీనర్లు, ఆర్‌బీఎస్ కన్వీనర్లు, సుల్తానాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ ము త్యం సునీతారమే, బీఆర్ఎస్ అధ్యక్షుడు పారుపెల్లి గుణపతి, కౌన్సిలర్లు గుర్రాల శ్రీనివాస్, పా రుపెల్లి జ్ఞానేశ్వరి, పసెడ్ల మమతసంపత్, అనుమాల అరుణబాపురావు, కూకట్ల గోపి, గాజుల లక్ష్మీరాజమల్లు, గోట్టం లక్ష్మీమల్లయ్య, రెవెల్లి తిరుపతి, కొట రాంరెడ్డి, ఓదెల నుంచి బీఆర్ఎస్ నా యకులు బండారి ఐలయ్య యాదవ్, ఢిల్లీ శంకర్, పాకాల సంపత్‌రెడ్డి, తరలి వెళ్లారు. కాల్వశ్రీరాంపూర్ నుంచి ఎంపీపీ నూనేటి సంపత్, జడ్పీటీసీ వంగళ తిరుపతిరెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గొడుగు రాజ్‌కుమార్, విండో చైర్మన్లు చదువు రాంచంద్రారెడ్డి, గజవెల్లి పురుషోత్తం, ఆర్బీఎస్ మండల కో–ఆర్డినేటర్ నిదానపురం దేవయ్య, సర్పంచులు, ఎంపీటీసీలు, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు, అనుబంధ సంఘాల నాయకులు, రైతులు, ప్రజలు భారీ స్థాయిలో తరలి వెళ్లారు. పలు గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు.



గోదావరిఖనిలో 'రామగుండం దశాబ్ది ప్రగతి సభ'లో నినాదాలు చేస్తున్న ప్రజలు



సుల్తానాబాద్‌రూరల్ :కాట్నపల్లి నుంచి కేటీఆర్ సభకు తరలివెళ్తున్న బీఆర్ఎస్ సర్పంచులు, నాయకులు, కార్యకర్తలు



ఓదెల: కొలనూర్ నుంచి తరలివెళ్తున్న నాయకులు, ప్రజలు



సుల్తానాబాద్: కేటీఆర్ సభకు తరలివెళ్తున్న బీఆర్ఎస్ శ్రేణులు



కాల్వశ్రీరాంపూర్ : పెద్దపల్లి సభకు తరలి వెళ్తున్న బీఆర్ఎస్ శ్రేణులు